వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 05 సెప్టెంబర్ 2023

# రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి

## ఐదుగురికి గాయాలు

బద్వేల్ సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండల పరిధిలోని నంది పల్లె సమీపంలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. వివరాల మేరకు ప్రొద్దుటూరు నుంచి వస్తున్న లారీ బద్వేల్ నుంచి మఠంకు వెళుతున్న ఆటో నంది పల్లె సమీపంలో ఢీకొన్నాయి. ఆటోలో ప్రయాణిస్తున్న మఠం మండలం చౌదరిపల్లికు చెందిన నాగిరెడ్డి, సిద్ధవటం మండలం మాధవ రానికి చెందిన వెంకట కృష్ణయ్యగా గుర్తిం చారు. ఆటోలో మొత్తం పదిమంది బద్వేల్ నుంచి మఠంకు వెళ్తున్నారు. వీరిలో బీ మఠం, సిద్ధ వటంకు చెందినవారు వెళుతుండగా ఈ రోడ్డు ప్రమాదం జరగడంతో కుటుం బ సభ్యులు తీవ్ర ఆవేదన గురయ్యారు. గాయపడిన వారిని బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థానానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కళాశాల బస్ డ్రైవర్ గుండెనొప్పితో మృతి

## సమయస్ఫూర్తిగా వ్యవహరించడంతో తప్పిన ప్రమాదం

రాయచోటి సెప్టెంబర్ 4, ప్రభాతవార్త




రాయచోటిలోని శ్రీ శిరిడిసాయి మహిళా డిగ్రీ కళాశాలలో అన్వర్ (72) బస్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. రోజు లాగే సోమవారం గొల్లపల్లి నుంచి విద్యార్థులను బస్సులో కళాశాలకు తీసుకెళ్తు న్నాడు. మార్గమధ్యంలో అకస్మికంగా గుండెపోటుకు గురయ్యాడు. అయినా తన సమయ స్ఫూర్తితో బస్సును చాక చక్యంగా రోడ్డుకు పక్కగా ఉన్న పంట పొలాల్లోకి తీసుకెళ్లి ఆపేశాడు. అక్కడే స్టీరింగ్‌పై తలవాల్చి మృతి చెందాడు. తన ప్రాణాలు ఫణంగా పెట్టి విద్యార్థులను సురక్షితంగా కాపాడిన అన్వర్ సమయస్ఫూర్తిని పలువురు కొనియాడారు. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ఎస్ఐ రఫీ సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేశారు.

# ఓట్ల తొలగింపు రీవెరిఫికేషన్ 7నాటికి పూర్తి చేయాలి

## రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా



రాయచోటి సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

ఓట్లను తొలగించిన వాటికి సంబంధించి రీవెరిఫికేషన్ సెప్టెంబర్ 7వ తేది నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్ లు, జేసిలతో ఓటర్ తయారీ తదితర ఎన్నికల అంశాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జేసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ ఓ సత్యనారాయణ, ఎన్నికల విభాగం అధికారులు, హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ.... సెప్టెంబర్ 25 లోపు ఓటర్ల జాబితాకి సంబంధించిన అన్ని మార్పులు, చేర్పులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఇంటింటి సర్వే, జంక్ క్యారెక్టర్స్ ను సవరించి పరిష్కరించే వాటికి సంబంధించి కొన్ని జిల్లాలో ఇంకా పెండింగ్ లో ఉన్నాయని వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏపిక్ కార్డు ప్రతి 15 రోజులకు ఒకసారి జనరేట్ చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించి అలసత్వం వహించకుండా ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. 06.01.2022 నుండి 31.03.2023 వరకు ఓట్లను తొలగించిన వాటికి సంబంధించిన రీవెరిఫికేషన్ సెప్టెంబర్ 7 వ తేది నాటికి పూర్తి చేయాలని అన్నారు. రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్లకు సంబందించిన పనులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని అన్నారు. ఎఫ్ ఎల్ సి వర్క్‌షాప్ సెప్టెంబర్ 15వ తేదీన విజయవాడలో ఎన్నికల సంఘం నిర్వహిస్తుందని, అందుకు గాను కలెక్టర్ ఒక సీనియర్ అధికారిని ఎఫ్ ఎల్ సి సూపర్‌వైజర్‌గా నియమించడంతో పాటు సంబంధిత సమావేశానికి కలెక్టర్లు, ఎఫ్ఎల్‌సి సూపర్‌వైజర్‌లు తప్పకుండా హాజరు కావాలన్నారు.

## మున్సిపల్ ఆదాయం పెంచేందుకు

# సర్వీస్ స్టేషన్ పేరుతో పెట్రోల్ బంకు ఏర్పాటు

## పెట్రోలు బంకు ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం , మేయర్, డిప్యూటీ మేయర్





కడప సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

మున్సిపల్ ఆదాయం పెంచుకునేందుకు కడప మున్సిపల్ కార్పొరేషన్ క్లీన్ కడప సర్వీస్ స్టేషన్ పేరుతో హెచ్ పి పెట్రోల్ బంకును ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్ బి. అంజాద్ బాషా, నగర మేయర్ కె. సురేష్ బాబులు సంయుక్తంగా పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం వద్ద మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కడప మున్సిపల్ కార్పొరేషన్ క్లీన్ కడప సర్వీస్ స్టేషన్ పేరుతో హెచ్ పి పెట్రోల్ బంకును అంజాద్ బాషా, సురేష్ బాబు, డిప్యూటీ మేయర్ ఎస్. ముంతాజ్ బేగం రిబ్బన్ కత్తిరించి, శిలాఫలకాలను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్ బి. అంజాద్ బాషా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయం సమకూర్చుకోవాలనే భావనతోనే ఈరోజు కడప నగరంలో ఒక హెచ్ పి సి ఎల్ (హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్) హిందుస్థాన్ పెట్రోలియం సంబంధించి పెట్రోల్ బంకును మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పెట్రోల్ బంకు నందు నాణ్యమైన పెట్రోల్ మరియు డీజిల్ అందుబాటులో ఉంటుందని నగర ప్రజలందరూ కూడా సద్వినియోగం చెప్పాలని అన్నారు. ఈ పెట్రోల్ బంకులో నగదు రహిత సేవలను జరుపడం జరుగుతుందని కేవలం ఫోన్ పే, గూగుల్ పే మాత్రమే అనుమతించడం జరుగుతుందని నగరాభివృద్ధిలో భాగంగానే మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్ భాష, నగర మేయర్ కె సురేష్ బాబు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్, డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం లతోపాటు కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, ఇతర కార్పొరేటర్లు బాలస్వామి రెడ్డి, బసవరాజు, అజ్మతుల్లా ఖాన్, జహీర్, రామచంద్రయ్య, త్యాగరాజు, సుబ్బారెడ్డి, నాయకులు నారపరెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, జయచంద్రారెడ్డి, అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు సత్వర పరిష్కారం అందించాలి

## స్పందన కార్యక్రమంలో కలెక్టర్ విజయ్ రామరాజు



కడప సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

"స్పందన" ద్వారా సమర్పించే అర్జీలకు.. సత్వర పరిష్కారాన్ని అందించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజుతో పాటు జేసి జి.గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ, డ్వామ, ఐసిడిఎస్ పీడిలు యదు భూషన్ రెడ్డి, శ్రీ లక్ష్మిలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్క రించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్క రించాలన్నారు. అనంతరం అర్జీ దారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో సిపిఓ వెంకట రావు, డి.ఎమ్. హెచ్.ఓ.డా. నాగ రాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.రమాదేవి, ఆర్.డబ్ల్యూ.ఎస్.ఎస్.ఈ వీరన్న, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, వ్యవసాయ శాఖ జేడీ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ ఎస్.ఈ. శ్రీనివాస రెడ్డి, హౌసింగ్ పీడి కృష్ణయ్య, ఎస్సి కార్పొరేషన్ ఈడి వెంకట సుబ్బయ్య, బిసి సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సచివాలయం, వాలంటరీ వ్యవస్థలు దేశానికే ఆదర్శం

## సచివాలయ నూతన భవన ప్రారంభంలో ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



అభివృద్ధికి సోపానాలుగా గ్రామ సచివాలయులు నిలుస్తున్నాయని వైఎస్ ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.లక్కిరెడ్డిపల్లె మండలం బి యర్రగుడి గ్రామ సచివాలయ నూతన భవన ప్రారంభంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, సింగల్ విండో అధ్యక్షుడు యర్రమరెడ్డి, సర్పంచ్ రెడ్డెయ్య ,ఎంపిటిసి లక్ష్మినారాయణ ,స్థానిక నాయకులుతో కలసి శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ గదులను శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. భవన నిర్మాణాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ప్రజల ముంగిటకే సేవలు అందిస్తూ భరోసానిస్తోందన్నారు. సచివాలయ అధికారులు, సిబ్బంది , వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో అమలవుచున్న సచివాలయ వ్యవస్థ ఇతర రాష్ట్రాలు, దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. నిర్దేశిత సమయం కన్నా ముందుగానే ప్రజలకు సేవలు అందుతున్నాయన్నారు.సచివాలయాల్లో జవాబుదారితనం, పారదర్శకంగా సేవలు అందుతున్నాయన్నారు. ప్రజల సమస్యలపై సచివాలయ అధికారులు దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. మారుమూల గ్రామాలలోని సచివాలయాలకు సైతం ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంక్షేమ, అభివృద్ధి పథకాలును చేపట్టి తనదైన ముద్ర వేసుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి,మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య, సింగిల్ విండో ప్రెసిడెంట్లు ఎర్రం రెడ్డి, సిద్ధక రామచంద్రారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్,మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి,ఎంపీటీసీలు పోలిరెడ్డి సుబ్బారెడ్డి, లక్ష్మినారాయణ, జగన్మోహన్ రెడ్డి, సుబ్బరాయుడు,సర్పంచ్లు రెడ్డయ్య, జనార్దన్ రెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, రమణయ్య, మహేంద్ర బాబు,మాజీ ఎంపీటీసీలు రాజేంద్ర నాథ్ రెడ్డి, మాజీ సర్పంచులు కొండా ప్రసాద్ రెడ్డి, రామచంద్రయ్య,విజయ భాస్కర్ రెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్లు మల్ రెడ్డి, నాగముణి, ఉప సర్పంచ్ వేమిరెడ్డి రాజారెడ్డి, మహమ్మద్ రఫీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు విజయభాస్కర్, ఘోర, వైఎస్ఆర్సిపి నాయకులు శంకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కమలనాభుడు, వేణు గోపాల్, శివ మల్లప్పనాయుడు, అరిగెల శ్యామ్, గజేంద్రరెడ్డి, అశోక్ రెడ్డి, సుబ్బరాజు, వీరబల్లి గంగిరెడ్డి, నాగిరెడ్డి, పురుషోత్తం,మధుసూదన రెడ్డి, షౌకత్ అలీ,నాసిర్ హుస్సేన్, సాధుల్లా, బాబు, సుధాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, ఈశ్వరయ్య, గంగిరెడ్డి, ఢిల్లీ విశ్వనాథ,కార్తీక్, సంతోష్, గణేష్ రెడ్డి, మోహన్ రెడ్డి, రఘునాథ రెడ్డి,బాబు కుమార్,సైమన్, వెంకట్రామిరెడ్డి,గౌస్,మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో ఉపాధి పనులపై

# సామాజిక తనిఖీ బృందం గ్రామసభలు

రామాపురం సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని రాచపల్లి, బండపల్లి, గోపగుడిపల్లి గ్రామాలలో సోమవారం 2022 ఏప్రిల్ ఒకటి నుంచి 2023 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి హామీ పథకం కూలీలు చేసిన పనులకు సంబంధించి సోమాజిక బృందం ఆయా గ్రామ సభ సచివాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ సురేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ రాచపల్లి గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులు 303పనులకు గాను 2 కోట్ల 37 లక్షల 90 వేల 374 రూపాయలు పనులు జరిగాయన్నారు. గ్రామంలో మొత్తం 1300 జాబ్ కార్డు ఉండగా అందులో పనిచేసిన కూలీలు 1100 మంది కూలీలు పనులు చేశారన్నారు. ఈ గ్రామంలో ఉపాధి పనులతో పాటు హౌసింగ్ ఆర్టికల్చర్స్ చేపట్టిన పనులపై సామాజిక బృందం రికార్డును పరిశీలించారు. అలాగే బండపల్లి గ్రామంలో 23 పనులు సంబంధించి 40 లక్షల 5 వేలు రూపాయలు ఖర్చు చేశారన్నారు. అందులో హౌసింగ్ ఆర్టికల్చర్ డకోటా తదితర పనులపై అధికారులు పనులను రికార్డులను తనిఖీ చేశారు .గ్రామంలో మొత్తం 463 జాబ్ కార్డు సంబంధించిన రికార్డులను తనిఖీ బృందం పరిశీలించారు. అలాగే గోపగుడి పల్లి గ్రామంలో 84 పనులు సంబంధించి రూ 40 లక్షల వరకు ఉపాధి హామీ పథకం పనులు చేపట్టారు. ఈ పనులు హౌసింగ్ ఆర్టికల్చర్ డకోట. పూడిక తీత పనుల పైన రికార్డులను పరిశీలించారు. గ్రామంలో మొత్తం 434 జాబ్ కార్డులు ఉండగా అందులో 400 మంది జాబ్ కార్డులు సంబంధించిన కూలీలు పనులు చేశామన్నరు. పనులు సంబంధించిన రికార్డులను ఆయా గ్రామ సచివాలయాల్లో ఉపాధి కూలీలతో సమావేశం అయ్యి సామాజిక బృందం వారు రికార్డులను తనిఖీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామకృష్ణుడు. డిఆర్ పి లు పవన్. బొమ్మప్ప. స్వామి. టీఏలు సురేంద్రనాథ్ నాయుడు. బాబు. సతీష్ కుమార్ రెడ్డి. రమణారెడ్డి. ఫీల్డ్ సిబ్బంది. ఉపాధి కూలీలు. పాల్గొన్నారు.




# అక్రమ కేసులకు భయపడేది లేదు

## ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి

రాయచోటి సెప్టెంబర్ 4,ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా అంగళ్లు, చిత్తూరు జిల్లా పుంగనూరు అల్లర్ల ఘటనలో వైసిపి ప్రభుత్వం టిడిపి నేతలపై బనాయించిన అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని ఆర్ఆర్ సోదరులు ,రాయచోటి నియోజవర్గ టిడిపి ఇన్చార్జి రమేష్ కుమార్ రెడ్డి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు ,ఆర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా బాబుపై ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులకు సంబంధించి సోమవారం చల్లా బాబు తన అనుచరులతో కలిసి పుంగ నూరు పోలీస్ స్టేషన్‌లో లొంగి పోయారు . ఈ సంద ర్భంగా చల్లాబాబుపై పెట్టిన అక్రమ కేసులను ఖండించారు.పుంగనూరులో వైసిపి ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల్లో పోలీస్ స్టేషన్ లో సరెండర్ అవుతున్న పుంగ నూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా బాబుతో పాటు పార్టీ నేతలకు అండగా ఆర్ఆర్ సోదరులతో పాటు అన్నమయ్య జిల్లా, కడప జిల్లా టిడిపి నాయకులు , కార్యకర్తలతో తరలి వెళ్లారు

# వెలిగల్లు ప్రాజెక్టు నీటిని పంటపొలాలకు అందిస్తాం

## ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

వెలుగల్లు ప్రాజెక్టు కుడి కాలవ నుంచి నీరు లక్కిరెడ్డిపల్లి మండలంలోని అన్ని చెరువులకు నింపి పంట పొలాలకు నీరును అందిస్తున్నామని ఈ నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. వారు సోమవారం మండలంలోని కాలాడివాండ్లపల్లి వద్ద టెక్వాల్ ద్వారా నీరును విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... లక్కిరెడ్డిపల్లె ప్రాంత రైతులు, ప్రజల కోరిక మేరకు వెలిగల్లు ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. దాదాపు మూడు నెలల పాటు వెలిగల్లు ప్రాజెక్టు నుంచి ఒక టీఎంసీ వరకు నీరు రావడం జరుగుతుందన్నారు. రైతులందరూ నీరు వృధా చేయకుండా సద్వినియోగం చేకోవాలన్నారు. లక్కిరెడ్డిపల్లి ప్రాంతంలో ఎక్కువగా వరి, వేరుశనగ, ప్రొద్దు తిరు గుడు, మొక్కజొన్న, టమోటా వంటి పంటలు పండించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత రైతుల కొరకు వెలిగల్లు కుడికాలువ నుంచి బొంతి రాళ్లకుంట, దిన్నేపాడు, కోమిటి వాండ్లచెరువు, లకు సంబంధించి ఒక టిఎంసి నీరు అందిస్తామన్నారు ఈ ప్రాంతంలోని రైతులందరూ వివిధ పంటలు సాగు చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. ఖరీఫ్ రబీలో పంటలు సాగు చేసుకోవచ్చున్నారు. రైతులందరూ సాగునీరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.. అన్నమయ్య జిల్లాలో రైతులకు ఎటువంటి సమస్యలున్న వెంటనే తమకు గానీ జిల్లా ఉన్నతాధికారులకు, వ్యవసాయ అధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్క రిం చుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు చేతుల మీదుగా ఆఫ్ టెక్ పాయింట్ నుంచి నీరు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ విశ్వనాథరెడ్డి, ఇరిగేషన్ ఎస్‌ఈ శ్రీనివాసులు, ఈఈ శ్రీనివాసులురెడ్డి, డిఈలు శిరీష్ కుమార్, ప్రతాప్, ఏఈ పావని, జడ్పిటిసి రెడ్డయ్యా సర్పంచులు ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



## మాతమ్మ దేవాలయానికి, తైక్వాండో క్రీడాకారులకు ధ్వజారెడ్డి నగదు విరాళం

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని అనంత రాజు పేట అరుంధతివాడలో అరుంధ తీయుల విజ్ఞప్తి మేరకు రైల్వేకోడూరు ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి 1.10,116 నగదును గ్రామస్థులకు స్థానిక వైసిపి కార్యాలయంలో అందజేశారు. అదేవిధంగా తైక్వాండో క్రీడాకారులకు చేయూతనిచ్చే విధంగా వారికి ఖర్చులకు కాను 15 వేల నగదును రామిరెడ్డి ధ్వజారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి స్థాయిలో మాతమ్మ దేవాలయాలకు రైల్వేకోడూరు నియోజకవర్గంలో అడిగిన ప్రతిఒక్క గ్రామస్థులకు తమవంతు సహకారంగా నగదును అందజేస్తున్నామని ధ్వజారెడ్డి పేర్కొన్నారు. అదే కోవలో తైక్వాండో క్రీడాకారులకు ఖర్చులకు కాను 15 వేల రూపాయల నగదును అందజేస్తున్నామని, క్రీడల్లో వారి ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకు మరింత కృషి చేసి రైల్వేకోడూరుకు పేరు ప్రఖ్యాతులు తేవాలని రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. ముఖ్యంగా అర్థరాత్రి సమయంలోను అన్నివేళలా అందుబాటులో ఉండి పేదల సేవే పరమార్థంగా భావించి సేవలు అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతరాజుపేట అరుంధతివాడ వాసులు, తైక్వాండో క్రీడాకారులతో పాటు రమణారెడ్డి, బత్తల సుబ్రమణ్యం, బుల్లెట్ శివతో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## 13న కుక్కలదొడ్డి ఉరుసు

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని అన్నమయ్య జిల్లా సరిహద్దు గ్రామమైన కుక్కలదొడ్డి నందు ఈనెల 13న ఉరుసును నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్ద, మాజీ సర్పంచ్ ఎస్.జహంగీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు ప్రాంతం నుండి ఈ ఉరుసుకు తిరుపతి జిల్లా, చిత్తూరు జిల్లా, అన్నమయ్య, కడప జిల్లాల నుంచి భారీగా భక్తులు పాల్గొంటారని అన్నారు. కామిర్ హజరత్ షేక్ సయ్యద్ సర్వరుద్దీన్ సాహిద్ హౌలాయ, రహమతుల్ల ఉరుసును విజయవంతం చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు షేక్ అక్బర్‌బాషా ఆధ్వర్యంలో నిర్వహిస్తారని, ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు శాసనసభ్యులు, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ముఖ్యులు పాల్గొంటారని జహంగీర్ తెలిపారు.

## కొత్త పింఛన్లు మంజూరు

పుల్లంపేట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త

పుల్లంపేట గ్రామ పంచాయతిలో కొత్తగా 16 వివిధ రకాల పింఛన్లు మంజూరయ్యాయని సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి సోమవారం తెలిపారు. కొత్తగా మంజూరైన 16 మందికి ఆయన పింఛన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైఎస్ఆర్‌సిపి నాయకులు సారధి, ఇంకా పలువురు పింఛనుదారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వర్షం పడితే రోడ్లు కాలువగా మారాయి

నందలూరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్త



నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతి పరిధిలోని నీలిపల్లె ప్రాంతం చిన్న వర్షానికి రోడ్లు కాలువలుగా ఉన్నాయని స్థానికులు అంటున్నారు. దీని గురించి స్థానికంగా ఉన్న ప్రజలు అనేక మార్లు పంచాయతి అధికారుల దృష్టికి, నాయకుల దృష్టికి తీసుకునిపోయినా ఎటువంటి ప్రయోజనం లేకపోయిందని వారు అంటున్నారు. గతంలో రాజంపేట ఆర్‌డిఒ, జెసి ఈ ప్రాంతాన్ని పరిశీలించి వర్షపునీరు ఆగకుండా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికంగా ఉన్న అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఉత్తర్వులను ఇచ్చినప్పటికి ఫలితం శూన్యం. దీన్నిబట్టి చూస్తే మండల అధికారులు ఎంత నిర్లక్ష్య దోరణి అవలంభిస్తున్నారో అర్థమవుతోంది. స్థానికంగా ఉన్న నాయకులు వర్షాలు కురిసినప్పుడు వచ్చి ఫోటోలు దిగి వెళుతున్నారు తప్ప పనులు మాత్రం జరగడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యపై దృష్టిసారిస్తారో లేక చూసి చూడనట్లు వ్యవహరిస్తారో వేచి చూడాలి.

## 16 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం

### కెసి కెనాల్‌కు నీరు విడుదల?

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త



కడప, కర్నూలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో పెన్నానది పరవళ్లు తొక్కుతుంది. ఆదివారం కంటే సోమవారం పెన్నానదికి వరద ప్రవాహం మరింత ఎక్కువగా పోటెత్తింది. ఒకవైపు కుందూ నదికి కూడ వరద వస్తుండడం, పెన్నానదికి కూడ వరద ప్రవాహం వస్తుండడంతో కెసి కాలువకు నీరు విడుదల చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. అధికారిక లెక్కల ప్రకారం సోమవారం 16010 క్యూసెక్కుల వరద ప్రవాహం నమోదైంది. దీంతో ఈ ఖరీఫ్‌లో పెన్నాకు వరద పోటెత్తడం ఇదే ప్రథమమని చెప్పవచ్చు. వరద ప్రవాహం కొనసాగినట్లయితే కెసి కాలువ కింద వరదనీటిని విడుదల చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఒకవైపు ఖరీఫ్ సీజన్ సగం పైన పూర్తయ్యింది. కేవలం నెల రోజుల్లో ఖరీఫ్ సీజన్ ముగియనుంది. ఖరీఫ్ సీజన్ ముగిసేలోగా కెసి కాలువ కింద రైతులు వరిపంట సాగు చేయడం అనుమానమే అన్నట్లు ఉండేది. తాజాగా పెన్నానదికి వరద రావడంతో కెసి కాలువ ఆయకట్టు రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. కనీసం రబీలోనైనా వరిపంట సాగు చేసేందుకు అవకాశాలు లేకపోలేదు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా నలుగురు ఎంపిక

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త

జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా 23 మందిని ఎంపిక చేశారు. అందులో రాజంపేట మండలంలో నలుగురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. స్కూల్ అసిస్టెంట్‌లుగా రాజంపేట మండలం ఆకే పాడు ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు ఎన్.సత్యనారాయణ ఎంపికయ్యారు. ఇదే మండలానికి చెందిన స్కూల్ అసిస్టెంట్ డి.చెంగల్‌రాజు చెర్లోపల్లె హైస్కూల్ ఎంపికయ్యారు. ఎస్‌జిటి విభాగంలో బి.సుధాకర్ కొండ్లోపల్లె ప్రాథమికోన్నత పాఠశాల ఎస్‌జిటి సోమశేఖర్ కూడా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. మంగళవారం గురుపూజోత్సవం సందర్భంగా వీరికి జిల్లా యంత్రాంగం అవార్డులను ప్రధానం చేయనుంది.

## మేస్త్రి నారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలి



రాజంపేట అర్బన్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త

మండలంలోని సుండు వారి పల్లె జగనన్న కాలనిలో నిర్మాణంలో ఉన్న ఇంటి మెట్లకు వేసిన కాంక్రీట్ బండ కూలి మృతిచెందిన మేస్త్రి వడ్డె నారాయణ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని జనసేన నేత అతికారి దినేష్ డిమాండ్ చేశారు. సోమవారం మృతిచెందిన నారాయణ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. నారాయణ కుటుంబం ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మృతుని భార్యకు 10 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేల్దారి పని చేసుకునే నారాయణ జగనన్న కాలనిల్లో ఓ ఇంటి మెట్లకింద కూర్చొని ఉండగా ఒక్కసారిగా మెట్లు కుప్పకూలాయన్నారు. కాంట్రాక్టర్ నాణ్యతగా ఇంటిని నిర్మించకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపించారు. తక్షణమే కలెక్టర్ జోక్యం చేసుకుని నారాయణ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు. దినేష్ వెంట జనసేన నేతలు ఓబులేశు, గుగ్గిళ్ల నాగార్జున, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఆర్వో ప్లాంట్‌కు భూమి పూజ

కలికిరి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



కలికిరి పంచాయతీ చెరువు ముందరపల్లెలో మండల పరిషత్ నిధుల తో నిర్మించనున్న ఆర్వో ప్లాంట్‌కు సోమవారం నాయకులు భూమి పూజ చేశారు. చెరువు ముందరపల్లెలో వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ రూ.6లక్షలు నిధులను మంజూరు చేయడం జరిగింది. దీంతో సోమవారం ఎంపీపీ తనయుడు వేంపల్లె బావాజీ, పలువురు నాయకులు, భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మారయ్య, లక్ష్మీపతి, సౌకత్ అలీ, ఎర్రయ్య, సయ్యద్, మధు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేత

కలికిరి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



కలికిరి పంచాయతీలో ఖాళీగా ఉన్న 3 వాలంటీర్ పోస్టులను ఎంపీడీవో గంగయ్య భర్తీ చేశారు. వారికి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు బావాజీ, నాయకులు మధు, పలువురు పాల్గొన్నారు.

## గ్యాస్, పెట్రోలు, కరెంటు ఛార్జీలు తగ్గించాలి

ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



నిత్యావసర వస్తువులు, గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు, కరెంటు ఛార్జీలు తగ్గించాలని సీపీఎం కార్యదర్శి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పలువురితో కలిసి తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలు పెంచిన గ్యాస్ ధరలతో వంట కూడా చేసుకునే పరిస్థితిలో లేరని డీజిల్, పెట్రోలు, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయని సామాన్య ప్రజలు బతికే పరిస్థితి లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలపై దృష్టి సారించి సామాన్య ప్రజలు బతికేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు ముంతాజ్ బేగం, మహిళా సంఘం కార్యదర్శి వెంకట సుబ్బమ్మ, భానుమతి, సర్వేశ్వరి, లక్ష్మీదేవి, రాములమ్మ, చెన్నారెడ్డి, బాబు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు పరిశీలన

కమలాపురం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



కమలాపురం మండలంలోని పొద దుర్తి గ్రామంలోల సోమవారం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏపీ నరసింహా రెడ్డి ఈ పంట నమోదు ప్రక్రియను పరిశీలించి క్షేత్రస్థాయి సిబ్బందికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇప్పటి వరకు కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలో 95% వరకు ఈ క్రాప్ బుకింగ్ పూర్తయిందని తెలిపారు. అలాగే మిగిలిన రైతులు పంట సాగు చేసి ఈ క్రాప్ నమోదు చేసుకోని వారు మీ రైతు భరోసా కేంద్రం సంప్రదించి ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. క్షేత్ర స్థాయి సిబ్బంది కూడా ఎవరైనా ఈ క్రాప్ చేసుకోని వారుంటే వారికి తెలియజేసి ఈ క్రాప్ చేయాలని తెలిపారు. అలాగే ఈకేవైసీ కూడా చేసుకుంటేనే పంట నమోదు పూర్తవుతుందని తెలిపారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలో రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి దస్తగిరి, ఎంపీఈవో వికాస్ కుమార్‌రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వెంటనే దుప్పట్లు పంపిణీ చేయాలి

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు దుప్పట్లను వెంటనే పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్‌వైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కన్నెలూరు శంకర్ డిమాండ్ చేశారు. రాజన్న సంక్షేమ రాజ్యం, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకుపోవడమే మా ప్రభుత్వం లక్ష్యమని డంకాల మోగించే రాష్ట్ర సీఎం జగన్ ఇప్పటి వరకుఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ, సంక్షేమ హాస్టల్స్ విద్యార్థినీ, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడమే రాజన్న సంక్షేమ రాజ్యమా అని వారు మండిపడ్డారు. జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో 20వేల మంది విద్యార్థినీ విద్యార్థులు తమ చదువులు కొనసాగిస్తున్న పరిస్థితి. రాన్నుది వర్షా, చలికాలం కావునా విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఒరుగంటి నాగేంద్రబాబు, జిల్లా సహాయ కార్యదర్శి సోహైల్, జిల్లా కమిటీ సభ్యులు ఆజాద్ పాల్గొన్నారు.

## మహా సుదర్శన హోమం లోక కల్యాణార్థం కోసమే హోమం

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



లోక కల్యాణార్థం ఈనెల 6వ తేదీన శ్రీసర్వేశ్వర మహర్షి ఆశ్రమం నందు గల శ్రీ రాజరాజేశ్వరి మందిరంలో మహా సుదర్శన హోమాన్ని నిర్వహిస్తున్నట్లు మిందూ ధార్మికవేత్త కల్లూరు విజయానందంరెడ్డి, సర్వేశ్వర మహర్షి సేవా సమితి అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి, శ్రీపుష్పగిరి క్షేత్ర ధర్మ పరిరక్షణ సేవా ఎస్.భారవి తెలిపారు. నగరంలోని సప్తగిరి నగర్‌లో ఉన్న శ్రీ కంచి కామకోటి పీఠం శ్రీ సర్వేశ్వర మహర్షి ఆశ్రమ సేవా సమితి కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో మహా సుదర్శన హోమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 9 గంటల నుంచి హోమం జరపడం జరుగుతుం దన్నారు. అనంతరం తీర్థ, అన్న ప్రసాదాలను వితరణ జరుగుతుం దన్నారు. ఈ మహాసుదర్శన హోమం ప్రారంభోత్సవ కార్య క్రమానికి ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, కడప నగర మేయర్ సురేష్ బాబు, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ డి.మల్లికార్జునాండ్డిలే హాజరవుతారని వారు తెలిపారు. లోకకల్యాణ అర్థం నిర్వ హించే మహా సుదర్శన హోమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాఇలని వారు కోరారు. ఈ సమావేశంలో ఉమామహేశ్వర రావు రఘునాథ్ పాల్గొన్నారు.

## విద్యా పథకాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు తీవ్ర అన్యాయం..

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



సమాజానికి దశ, దిశ నేర్పేది విద్య మాత్రమే ననేది జగమెరిగిన సత్యం. మనిషి అభివృద్ధి చెందాలన్నా అభ్యున్నతి సాధించా లన్నా విద్దే ప్రధా నం. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలు, భారత ప్రభుత్వం దేశంలో నూతన విద్యా విధానాలను తీసుకొచ్చి అమలు చేస్తున్నాయని విద్యా విధానాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లకు అన్యాయం జరుగుతోందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భరత్‌కుమార్‌లు ఆరోపించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ ప్రకారం దక్కాల్సిన సీట్లను అమ్ముకోవడమంటే వారి జీవితాలను అమ్మకానికి పెట్టడమే అని గుర్తించా లన్నారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని బడుగు బలహీన వర్గాలకు దమాషా ప్రకారం సీట్లు పొందేలా చూడాలని కోరుతున్నామన్నారు.

## అనుగ్రహ పరిపూర్ణరాలు ఆరోగ్య మాత

### – రెవ ఫాదర్స్ విజయబాబు, సాంసన్

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

జ్యాకిము, అన్నమ్మల కుమార్తె అయిన మరియతల్లి దేవుని మాట చొప్పున ఆయన చిత్తానుసారం విధేయించి జీవించినదని, దేవుని అనుగ్రహాలు దీవెనలు ఆమెపై సమృద్ధిగా ఉన్నాయని అందుకే ఆమె అనుగ్రహ పరిపూర్ణురాలుగా కొనియాడబడుతోందని జమ్మలమడుగు విచారణ గురువులు రెవ ఫాదర్ విజయ బాబు, సాంసన్‌లు అన్నారు. పులివెందుల విచారణ గురువులు రెవ ఫాదర్ ప్రకాష్ ఆధ్వర్యంలో పాటలు తేరు దివ్య బలిపీఠం అలంకరణ నిర్వహించారు. దివ్యపూజ బలి అనంతరం పూజను సందేశాన్ని అందించిన గురువులకు శాలువా, పూలమాల, పుష్పగుచ్ఛం, శాంతి సేవా సొసైటీ వారి మెమెంటో, పుష్పగుచ్ఛాలు, శాంతి సేవవా సొసైటీ వారి మెమెంటో, అరులయ్య, కరుణయ్య పుస్తకంతో వారిని చర్చి పెద్దలు సత్కరించారు. కార్యక్రమంలో పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ ఎండీ ప్రసాదరావు, సహాయ డైరెక్టర్ ఫాదర్ విల్సన్, ఆరోగ్యమాత, అమ్మగార్లు, అఫోన్స్ క్రిస్టఫర్, జోజయ్య, బిషప్ డ్రైవర్ బాబు, ఆర్ఫ్ సహాయ రాజ్, విన్సెంట్ సంజీవరెడ్డి, ఆనంద్, సుందరమ్మ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు పదవులతో పాటు రాజ్యాధికారం కావాలి

### – మాల మహానాడు జాతీయ నాయకుడు గొర్ల అరుణ్‌కుమార్

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



రాష్ట్రంలో అధికారంలో ఏ పార్టీ ఉన్నా దళితులకు మేలు చేస్తామంటూనే వారికి పదవులు కట్టబెట్టి అధికారాన్ని మాత్రం నాయకులు వద్దనే ఉంచుకుం టున్నారని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గొర్ల అరుణ్‌కుమార్ అన్నారు. సోమవారం కడప నగరంలోని వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుల కొరకు డా.బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నామంటూ ఎస్సీ కాలనీలలో ఎస్సీలకు కేటాయిం చిన వర్గీకరణ కావచ్చు, సబ్ ప్లాన్ కావచ్చు అడ్డదారులలో పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, సబ్ ప్లాన్ నిధులు కేటాయించినప్పుడు నిధులు ఆయా దళిత కాలనీలలో పెట్టి ఉంటే దళిల కాలనీల్లో ఎపుడ్పుడో అభివృద్ధి ఉండేవన్నారు. దేశవ్యాప్తంగా కూడా దళితులను అణగదొక్కే విధంగా హింసిస్తున్నారని అందుకు నిదర్శనమే మణిపూర్ ఘటన అన్నారు. ఇందుకోసమని మాల మహానాడు ఆధ్వర్యంలో వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, మహాల మహానాడు జిల్లా అధ్యక్షులు పొట్లాల చంద్రశేఖర్, మాల మహానాడు రాష్ట్ర కన్వీనర్ సునీత, అశోక్ పాల్గొన్నారు.

## పెద్దముడియంలో రోడ్డు ప్రమాదం

జమ్మలమడుగు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

పెద్దముడియం మండలం చిన్నపసుపుల వద్ద సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆటో డ్రైవరు నిర్లక్ష్యంతో కల్వర్టును ఢీకొట్టాడు. ఆటోలో ప్రయాణిస్తున్న 74 ఏళ్ల వృద్ధుడు మృతి చెందగా మరో ఆరు మందికి గాయాలయ్యాయి. ఒకరి పరిస్థితి విషమించడంతో కడపకు తరలించారు. ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేశారు. జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాన్ని ఎమ్మెల్యే డా.సుదీర్‌రెడ్డి పరిశీలించారు.

## జ్ఞానంపల్లి దళితులకు అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలి

### – సీపీఐ నాయకులు డిమాండ్

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె చిన్నఓరంపాడు పంచాయతీలోని జ్ఞానంపల్లె గ్రామానికి చెందిన దళితులకు ఇంటి స్థలాలు లేవని సోమవారం సీపీఐ నాయకులు జ్యోతిపున్నయ్య నాగముల ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా ఇంటి స్థలాలు లేవని అధికారులకు తెలిపిన స్పందించలేదని ప్రస్తుతం ఇప్పుడైనా స్పందించి దళితులైన నిరుపేదలకు అర్హత కలిగిన వారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్నారు. పక్కా గృహాలు మంజూరు చేసి పేద దళితులను ఆదుకోవాలని ఆయన వినతిపత్రంలో కోరారు. తహసీల్దారు స్పందించి వీలైనంత త్వరలో పరిశీలించి అర్హత కలిగిన వారికి ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నలుగురు జూదరులు అరెస్టు

వీరబల్లి సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

మండలంలోని వంగిమల్ల గ్రామపంచాయతీ మాధవాండ్లపల్లి కు చెందిన నలుగురు జూదరుల పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే మదావండ్ల పల్లి కు సమీపాన జూదం ఆడుతున్నారని గ్రామస్తులు తెలపడం తో సిబ్బంది తో అక్కడికి వెళ్లి జూదం వాడుతున్న నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.3340లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు.

## ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

### – స్పందన (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం లో జిల్లా ఎస్పీ అన్బురాజన్ స్పందనకార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలను తెలుసు కున్నారు. స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమ యంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికా రులను ఆదేశించారు. సైబర్ క్రైం బారిన పడ్డ బాధితులు పిర్యాదు ఏరకు సంబం ధిత పోలీసు అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రజలకు సైబర్ క్రైంకు సంబంధించిన ఎలాంటి సమస్య ఉన్నా ఆన్‌లైన్ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సైబర్‌క్రైం.గో.ఇన్ ద్వారా నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ)లో మరియు టోల్ ఫ్రీ నంబరు 1930కి ఫిర్యాదు చేయొచ్చని ప్రనజలకు ఎస్పీ సూచించారు.

## కమలాపురం సీఐగా రామకృష్ణారెడ్డి

కడప క్రైం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



కమలలాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బి.రామకృష్ణారెడ్డి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపురం సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై వాటిని ప్రోత్స హించే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమలాపురం సర్కిల్ పరిధిలోని ప్రతి మండలంలో పర్యవేక్షణ చేస్తానన్నారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానన్నారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తానన్నారు.

## సీఎం జగన్ మానస పుత్రికలు సచివాలయాలు

### – ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి

తంబళ్లపల్లె, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



ప్రజల చెంతకు పాలన కోసం సీఎం జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ తెచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచాడని ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి కొనియాడారు. సోమవారం రేణుమాకు లప్లిలో కొపనపల కోటీశ్వర్‌రెడ్డి నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని ఆయనతో పాటు వార్డ్‌ఎడ్ ఛైర్మన్ కొప్పల ప్రకాష్‌రెడ్డిలు ప్రారంభించి పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో తంబళ్లపల్లె మండలం అభివృద్ధి బాటలో పరుగులు పెడుతోందన్నారు. గతంలో ఐదేళ్లకోసారి వచ్చే ఎమ్మెల్యేని చూసుకుంటాం అయితే పిలిస్తే పలికే ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి గుర్తింపు పొందడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలీ అహ్మద్, మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కోటిరెడ్డి, ఎంపీటీసీ మహేష్, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజిని సురేంద్ర, మాజీ వైకాపా అధ్యక్షుడు తాళ్ల చంద్రశేఖర్, వాటర్‌షెడ్ ఛైర్మన్ మల్లికార్జున, మార్కెట్ కమిటీ మెంబరు కొక్కంటి భాస్కర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, పద్మశాలి సంఘం రాష్ట్ర డైరెక్టర్ సురేంద్రనాథ్, గంగిరెడ్డిపల్లి మహేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసీల్దార్ శ్రీనివాసులు, వీఆర్వో నాగరాజు, కార్యదర్శి సాకమ్మ, సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## పల్లెబాటలో గడప గడపలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి మాటే..

తంబళ్లపల్లె, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం రేణుమాకులపల్లి పంచాయతీలో సోమవారం జరిగిన పల్లెబాట కార్యక్రమంలో గడప గడపలో మహిళలు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకన్న రాలేదని మహిళలు అడగడం విశేషం. ఉదయం సర్పంచ్ అహ్మద్ అలీ, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, వాటర్‌షెడ్ ఛైర్మన్ ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గడప గడపలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమం, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అభివృద్ధి పనులు తాండవించడంతో పాటు ప్రతి పథకం మా గడప చేరుతున్నట్లు చెప్పడంతో ప్రజా ప్రతినిధుల సంతోషం, అధికారుల్లో ఊరట కానవచ్చింది. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, మల్లయ్య కొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ఎంపీటీసీ మహేష్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుంట్ల సురేంద్ర, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పద్మశాలీ రాష్ట్ర డైరెక్టర్ సురేంద్ర నాత్, ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసీల్దారు శ్రీనివాసులు, ఎంఈవో త్యాగ రాజు, ఏఈలు అశోక్, హరినాత్, సుజాత, వీఆర్వో నాగరాజు, కార్యదర్శి హరినాథ్, సుజాత, వీఆర్వో నాగరాజు, కార్యదర్శి సాకమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త పింఛన్లు పంపిణీ

పెద్దమండ్యం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



మండలంలో కొత్తగా 136 పింఛన్లు మంజూరైనట్లు ఎంపిడివో శ్రీధర్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి చేతులుమీదగా పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా ఆరోగ్యంసరిలేక ఎమ్మెల్యేరాలేక పోయారు. దీంతో ఎంపిఎ పూర్ణ చంద్రికా రమేష్ చేతులుమీదుగా పె ంక్షన్లు పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అన్నిపథకాలు అందిస్తామని ఎంపిపి అన్నారు. ఇప్పటికి వచ్చిన పెంక్షన్లు 136కాగా మిగిలినవి రెండవవిడత వస్తాయని అర్హులైనవారు నిరాశ చెందవద్దని అన్నారు. వైఎస్ జగన్‌ప్రభుత్వంలో అర్హులైనప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే అందించడమే లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీ పీరమ్మ, సర్పంచులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఎంపిటీసీలు, మండల స్థాయి అధికారులు, వైసీపి కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

## ఎమ్మెల్యేచే నూతన ట్రాక్టర్లు ప్రారంభం

మదనపల్లె, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :



మున్సిపాలిటి ఆవరణంలో సోమవారం ఎమ్మెల్యే నవాజ్‌బాషా నూతన ట్రాక్టర్లను ప్రారంభించారు. ఎమ్మెల్యే పూజలు చేసి ట్రాక్టర్ నడిపి ప్రారం భించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటికి కొత్తగా నాలుగు ట్రాక్టర్లు మంజూరు అయ్యాయన్నారు. ఒకొక్క ట్రాక్టర్ రూ.7.50 లక్షలతో మంజూరు అయ్యిందన్నారు. రెండు ట్రాక్టర్లు శానిటేషన్ విభాగానికి, మరో రెండు ట్రాకర్లు వాటర్ ట్యాంకుల వినియోగానికి ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటిలో ప్రజలకు అవసరమైన పనుల వేగవంతానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, కమీషనర్ ప్రమీల, డిఈ శిరీష, కౌన్సిలర్లు బేబివెల్‌కం చంద్రశేఖర్, రాజా, మేస్త్రీ శ్రీనివాసులు, ఎస్‌వి.రమణ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సిపిఎం ధర్నా

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై నినాదాలు

మదనపల్లె, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :

ప్రజాసమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిననాటినుంచి గ్యాస్, పెట్రోల్, డీజల్ ధరలు రోజు రోజుకు పెరిగాయన్నారు. దీంతో నిత్యవసర వస్తువులు ఆకాశానాంటాయన్నారు. ధరలు పెరుగుదలతో సామాన్యప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎన్నికల హామీను కూడా కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. పరిశ్రమలు మూతపడుతుండడంతో నిరుద్యోగ సమస్య ఎక్కువుగా ఉందన్నారు. పట్టణాల్లో ఆస్థిపన్ను, నీటిపన్ను పెరగడంతో ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టుపెట్టి బిజెపి నాయకులు ముందు మోకాలొడ్డడం సిగ్గుచేటు అన్నారు. ప్రాజెక్టు బాధితులకు పునరావాసం సౌకర్యాలు వెంటనే కల్పించాలన్నారు. అనంతరం తహశీల్దార్ మహమ్మద్ చాంద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు వెంకటేష్, నాగరాజు, రఘునాథ్, అంజాద్‌ఖాన్, అశోక్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ ప్రోగ్రాం

మదనపల్లె, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఇంజనీరింగ్ వ్యవస్థ చాలా కీలకంగా ఉందన్నారు. ఇటీవల చంద్రయాన్-3 లాంచింగ్ విజయంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన శాస్త్రవేత్తలే ప్రముఖ పాత్ర పోషించారన్నారు. వారిలో చాలామంది సాధారణ ఇంజనీరింగ్ కళాశాలలో చదివిన వారు ఉండడం విశేషం. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. డాక్టర్ కె.విజయ భాస్కర్‌నాయుడు ఆర్‌ర్రి గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఒడి డాక్టర్ వివిఎన్.భాస్కర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# శివాలయం సెంటర్లో క్లాక్‌టవర్ నిర్మిస్తాం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి



ప్రొద్దుటూరు అర్బన్ సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

పట్టణ నడిబొడ్డున ఉన్న శివాలయం సెంటర్లో ఉన్న తృప్తి బేకరీ ఖాళీ స్థలంలో 125 అడుగుల క్లాక్ టవర్ నిర్మిస్తామని ఎమ్మెల్యే రాచమల్లో శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ప్రొద్దుటూరు నేడు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని, అందులో భాగంగా సెంటర్లో ఖాళీగా ఉన్న 11 సెంట్లు స్థలంలో నూతన టెక్నాలజీతో ఆకర్షణీయం గా అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి సహకారంతో, రెండు నుంచి మూడు కోట్ల వ్యయంతో ఎనిమిది నెలల కాలంలో అత్యంత సుందరం గా నిర్మిస్తామన్నారు.

**జగనన్న స్మార్ట్ సిటీపై దుష్ప్రచారాలు నమ్మొద్దు**

జగనన్న స్మార్ట్ సిటీపై కొందరు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మ వద్దని ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డి, అవుడా వైస్ చైర్మన్ నందన్ కుమార్ తెలిపారు. స్పార్క్ సిటీపై కోర్టు కేసులు ఉన్నాయని, టిడ్కోకు సంబంధించిన స్థలమని ఊహాగానాలతో తప్పుదారి పట్టిస్తున్నారని, ప్రభుత్వము అన్ని జాగ్రత్త లు తీసుకొని తయారు చేసిందని ఇందులో 200 మంది ప్లాట్లు కొను గోలు చేశారని ఇంకా 200 ప్లాట్లు మిగిలి ఉన్నవని ఉద్యోగులకు ఒక్క సెంటు చొప్పున 4 లక్షలతో, ఇతరులకు ఐదు లక్షలతో విక్రయిస్తున్నారని దుష్ప్రచారా లను నమ్మకుండా ఎవరైనా కొనవచ్చు అన్నారు. క్లాక్ టవర్ నిర్మాణం చేసే విధానాన్ని ప్రాజెక్టర్ ద్వారా అవుడా అధికారులు నిషేధికరించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, అవుడా అధికారులు, పాల్గొన్నారు.

# వైస్‌ఎంపిపి-2గా ఏకగ్రీవంగా ఎన్నికైక గాలి శ్రీనివాసులు

గాలివీడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శేకర్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి వెంకట్రామిరెడ్డి సోమవారం వైస్ ఎంపీపీ -2 ఎన్నిక నిర్వహించారు. గోరాన్ చెరువు ఎంపిటిసి గాలి శ్రీనివాసులును వైస్ ఎంపీపీ-2 గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయనను గాలివీడు ఎంపీటీసీ- 3 వైస్ ఎంపిపి అయిన మిట్టపల్లి యదు భూషణ్ రెడ్డి ప్రతిపాదించగా ఎగువ గొట్టివీడు ఎంపిటిసి చిన్న రెడ్డి బలపరిచారు. ఎన్నికకు హాజరైన ఎంపీటీసీలు శ్రీనివాసులుకు వైస్ ఎంపీపీ-2గా మద్దతు పలకడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక నియామక పత్రం అందుకున్న అనంతరం వైస్ ఎంపిపి 2 శ్రీనివాసులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆశీస్సులతోను తన ఎన్నిక సహకరించిన ఎంపిపి పద్మావతమ్మ ,వైస్ ఎంపిపి యదు భూషణ్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నాగ భూషణ్ రెడ్డి మండల జే సి ఎస్ కన్వీనర్ ఖాదర్ మొహ్మిద్దీన్,అన్ని గ్రామాల ఎంపిటిసి సభ్యుల,మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులకు, గోరాన్ చెరువు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గోరాన్ చెరువు గ్రామ అభివృద్ధితో పాటు మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలియజేసారు.ఎన్నిక అనంతరం వైస్ ఎంపిపి 2 శ్రీనివాసులు ను ఎంపిపి పద్మావతమ్మ , వైస్ ఎంపిపి- 1 యదు భూషణ్ రెడ్డి తదితరులు శ్రీనివాసులును శాలువా కప్పి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ఎంపిటిసి సభ్యులుతో పాటు గోరాన్ చెరువు మాజీ సర్పంచ్ నాగిరెడ్డి,మాజీ ఎంపీటీసీ చిన్న రెడ్డి వైసిపి నాయుకులు బ్రంహనందరెడ్డి, వేంకటాద్రి,కరుణాకర్ రెడ్డి,, సుబ్బారెడ్డి శివగంగిరెడ్డి తదితర,వైసిపి నాయుకులు కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన త్రిసభ్య కమిటి



పులివెందుల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :

పులివెందులలోని అంబకపల్లె రోడ్డులో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల ను సోమవారం త్రిసభ్య కమిటి సభ్యులు పరిశీలించారు. అధికారులు ఇచ్చిన మార్కింగ్ మేరకు ప్రజలు త్వరితగతిన తొలగించుకోవాలని, లేనిపక్షంలో ప్రభుత్వం జేసీబీతో తొలగించి ఆ ఖర్చును కూడా యజమానుల నుండే వసూలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీ, సర్వేయరు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్చరిక బోర్డునే దున్నేసీ ఆక్రమించారు



అట్లూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

మండలంలోని కామసముద్రం పంచాయతీ మాడపూరు పంచాయతీ పొలిమేరలో కామసముద్రం ప్రజలు సర్వే నెంబర్ 469 లో 3.99 సెంట్లు భూమి ప్రభుత్వం ప్రజల అవసరాలకు అవసరమని కేటాయించడం జరిగింది.కానీ కొందరు గ్రామస్తులు 2021లో నకిలీ పాసుబుక్కులు పుట్టించి ఆన్లైన్లో చేయించుకోవడం జరిగింది. ఈ విషయాన్ని అప్పటి తహసిల్దారు ఇందిరా రాణి దృష్టికి తీసుకెళ్లడంతో. అవి నకిలీ పట్టాలని తేలడంతో ఆన్లైన్లో తొలగించడం జరిగింది. అదే సర్వే నెంబర్ 469 లో ప్రభుత్వ భూమిగా హెచ్చరిక బోర్డు పెట్టడం జరిగింది. కానీ ఆదివారం మళ్ళీ జెసిబితో ఛదునుచేసి. దున్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారు. స్థానిక ప్రజలు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ అవసరాల కోసం పేద ప్రజల ఇంటి స్థలాలకు కేటాయించమని కామసముద్రం ప్రజలు గతంలో ఫిర్యాదు కూడా చేశారు. 469 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డు ఉన్నప్పటికీ చర్యలు ఏవని ప్రజలు ప్రశ్నిస్తున్నారు . ఆదివారం సెలవు కావడంతో ఇదే అదునుగా కొంతమంది రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై, పట్టపగలే జెసిబిలతో దర్జాగా దోసుకుంటున్నారు. రెవెన్యూ అధికారులే దోశ పెడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. హెచ్చరిక బోర్డు ఉన్నప్పటికీ కబ్జా చేసిన వారిపై చర్యలేవిని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

జాయింట్ కలెక్టర్ ఫర్మన్‌అహ్మద్‌ఖాఖ్



రాయచోటి సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు... ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్య నారాయణలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ.... పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# 16వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం



బద్వేల్ అర్బన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 16వ వార్డులో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ సుధ గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి కన్వీనర్ ఈగ యద్దారెడ్డి ఏపీ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందర రామిరెడ్డి తోపాటు పలువురు నాయకులకు వార్డు కౌన్సిలర్ నిమ్మకాయల మని, వార్డు నాయకులు నిమ్మకాయల గురివిరెడ్డి సుబోద్ కుమార్ రెడ్డి, శివారెడ్డి, తోపాటు పలువురు సాదర్వంగా ఆహ్వానం పలికారు, అనంతరం వార్డులో గడపగడప తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సుధ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు గడప వద్దకే చేరే విధంగా ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు, వార్డులో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలను కూడా ఏర్పాటు చేసి వార్డుల సమస్యలు లేకుండా చూస్తామన్నారు, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం వార్డులో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎవరెవరికి ఏమేమి వచ్చినది వివరించారు,ఈ కార్యక్రమంలో పి,అనిల్ కుమార్ రాజు, దుద్దుకూరు సత్యానారాయణ, గాజులపల్లె కేశవరెడ్డి, షేక్ అక్బర్, వనం పెంచల బాబు, డాక్టర్ శీను, సుబ్బారెడ్డి ఓబులయ్య, చెన్నయ్య, వెంకటేశ్వర్లు, పంగా చెన్న కృష్ణారెడ్డి పలువురు వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు బూత్ కన్వీనర్లు నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కలికిరి సీహెచ్‌సీని తనిఖీ చేసిన డీసీహెచ్‌ఎస్ డేవిడ్ కుమార్

కలికిరి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం అన్నమయ్య జిల్లా డీసీహెచ్ఎస్ డాక్టర్ టి.డేవిడ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలికిరి సీహెచ్‌సీలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలోని వార్డుల్లో పర్యటించి వైద్యాధికారులు రోగులకు అందిస్తున్న సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులు వైద్యాధికారులు వైద్య సిబ్బంది తమకు సకాలంలో స్పందిస్తూ వైద్య సేవలు అందిస్తున్నారని రోగులు డీసీహెచ్ఎస్ డేవిడ్‌కుమార్‌కు చెప్పడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యాధికారులు, వైద్యసిబ్బంది సమయపాలన ఖచ్చితంగా పాటించాలన్నారు. ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలన్నారు. చిన్నపిల్లలకు ప్రత్యేక వైద్యసేవలు అందించాలన్నారు. 24 గంటలూ ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉండి అందించాలన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. కలికిరి ఆసుపత్రికి కొత్తగా స్పెషలిస్టు వైద్యాధికారిని నియమించినట్లు డీసీహెచ్ఎస్ వైద్యాధికారులకు తెలిపారు. కలికిరి ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై డీసీహెచ్ ఎస్ సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యాధికారులు, వైద్యసిబ్బంది సమయ పాలన పాటించే విధంగా అదే విధంగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వై.పవన్ కుమార్‌కు సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారులు డా.అనిల్ కుమార్, డా.ఉదయ్‌కిరణ్, డా.వెంకటేష్, డా.సిమ్రన్, సిబ్బంది పాల్గొన్నారు.

# రామాలయంలో బీటెక్ రవి పూజలు



పులివెందుల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నగరిగుట్టలో వెలసిన శ్రీసీతారామ దేవాలయంలో సోమవారం మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయ కమిటి ఆహ్వానం మేరకు బీటెక్ రవి, ఆయన తమ్ముడు జయభరత్‌రెడ్డిలు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికారు.

# బద్వేల్ భూసమస్యలపై, ఇంటి స్థలాలపై ప్రత్యేక అధికారిని నియమించాలి

పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 04ప్రభాతవార్త:



బద్వేల్ నియోజకవర్గంలోని బద్వేల్, గోపవరం, పోరుమామిళ్ళ, కాశినాయన మండలాలలో భూ సమస్యలు, ఇంటి సమస్యలు అధికంగా ఉన్నాయని బిజెపి బద్వేల్ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ ఉట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా అనేకమైనటు వంటి రైతు సమస్యలు, భూ సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయన్నాని, ఎక్కడ చూసినా అన్యాయాలు, అక్రమాలు పెట్రేగిపోతున్నాయ న్నారు. దీని ఫలితంగా సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన వాటికి కూడా సరైన సమాధానాలు ఇవ్వక తమ దగ్గర తగినటువంటి సమాచారం లేనది తెలుపుతున్నారన్నారు. ఇందువలన సామాన్య ప్రజానీకానికం పొందవలసినటువంటి సరైన సమాచారం పొందలేకపోతున్నారన్నారు. జిల్లా కలెక్టర్, బద్వేల్ ఆర్డీవోలు వీటన్నింటిపైన ప్రత్యేకమైన దృష్టి సారించి ప్రత్యేకమైనటువంటి నిజాయితీ కలిగినటు వంటి అధికారులను నియమించినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దువ్వూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



మండల పరిధిలోని దువ్వూరు వయా కామనూరు మీదుగా ప్రొద్దుటూరు వెళ్లే రహదారిలో నేలటూరు మిట్ట వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దువ్వూరుకు చెందిన ఉదయ్‌కిరణ్(19) మృతి చెందాడు. మండల కేంద్రమైన దువ్వూరుకు చెందిన ఉదయ్‌కిరణ్, సాయిచరణ్‌లు ఇద్దరూ ద్విచక్రవాహనంలో ప్రొద్దుటూరు వెళ్లి అక్కడ తమ పనులు ముగించుకొని తిరిగి వస్తుండగా నేలటూరు మెట్ట సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో అతివేగంగా వెళ్తున్న ఆటో రోడ్డుపైకి రావడంతో మోటటూరు సైకిల్ ఢీకొంది. దీంతో మోటారు సైకిల్ వెనక ఉన్న ఉదయ్‌కిరణ్ ఎగిరి రోడ్డుపై పడ్డాడు. ఉదయ్ కిరణ్ రోడ్డు మీద పడగానే వెనక వైపు వస్తున్న ట్రాక్టరు కాలుపై వెళ్లడంతో నుజ్జు నుజ్జు అయ్యింది. గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఉదయ్‌కిరణ్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సాయిచరణ్‌కు గాయాలు అయ్యాయి. సంఘటనా స్థలాన్ని దువ్వూరు ఎస్సై శ్రీనివాసులు పరిశీలించారు. ఉదయ్‌కిరణ్ మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

# గడప గడపకు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తాం

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్తః

మండలంలోని గర్నిమిట్ట పంచాయతీలో చింతమాకులపల్లె నుంచి ఆవులయ్యగారిపల్లె రోడ్డు నిర్మాణానికి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి భూమి పూజ చేశారు. ఈరోడ్డుకు రూ.1.80కోట్లు మంజూరైయ్యాయి. అనంతరం కేవి.పల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వలంటీర్లు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు.గడప గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కావున ప్రజలు మళ్లీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో బడి పిల్లలతో మాట్లాడుతూ నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలో కలిగిన వసతులపై ఆరాతీశారు. మధ్యాహ్న భోజనం రుచిగా ఉందా మెనూ ప్రకారం పెడుతున్నారా అంటూ బడిపిల్లలతో ముచ్చటించారు. అనంతరం సొరకాయలపేట పంచాయతీ మిన్నమరెడ్డిగారిపల్లెలో మతిచెందిన ప్రేమలతమ్మ మతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గజ్జల శ్రుతి, ఎంపీపీ ఈశ్వరమ్మ, మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి



జమ్మలమడుగు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు కొలవలి, ఆర్బీకేలను ముద్దనూరు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తనిఖీ చేశారు. అనంతరం ఆయన గ్రామాల్లో ఖరీఫ్‌లో సాగు చేసిన కంది, కొర్ర, పత్తి, సోయా, చిక్కుడు పంటలను పరిశీలించారు. కేవలం రెండు రోజుల్లో 96.4 మి.మీటర్ల వర్షపాతం నమోదైందని తెలిపారు. ఈ వర్షం వల్ల రైతులకు ఎంతో మేలు చేకూరిందని తెలిపారు. రైతులు అనవసరంగా రసాయనిక ఎరువులు చల్లరాదని తెలిపారు. అలాగే పలు ద్రావణాల పిచికారి గురించి తెలిపారు. బొలిశెట్టి వెంకట స్వామి, రామ్, అలాగే ఆర్బీకే సిబ్బంది రామసుందర్‌రెడ్డి, వెంకటరమణలు పాల్గొన్నారు.

# రెవెన్యూ పరమైన ప్రజల సమస్యలు పరిష్కరించాలి

– ఏపీ టూరిజం డైరెక్టర్ వి.సాయికిశోర్‌రెడ్డి

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలంలో ఉన్న 22 పంచాయతీల్లోని ప్రజల సమస్యలు రెవెన్యూ పరమైన వాటికి సంబంధించిన సమస్యలను శాఖాపరమైన సమస్యలను పరిష్కార మార్గాలు చూపాలని ఏపీ టూరిజం డైరెక్టర్ కొత్తలూరు సాయి కిశోర్ రెడ్డి సోమవారం స్పందన కార్యక్రమం ద్వారా తహసీల్దార్ పుల్లారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆన్‌లైన్ మ్యుటేషన్ భూమి కొలతలు తదితర సమస్యలను పరిష్కార మార్గాలు సూపర్ అన్నారు. మండలంలో ఉన్న అన్ని శాఖల అధికారులు, ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిరిబాబు నాయుడు, సర్పంచులు పాపిరెడ్డి, జరుగు నారాయణరెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, సుకుమార్, శంకర్‌రెడ్డి తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# వెలుగుస్కూల్‌లో జాతీయ పౌష్టికాహార దినోత్సవం

మదనపల్లె, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో సోమవారం జాతీయ పౌష్టికాహార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదనపల్లె లయన్స్‌క్లబ్ అధ్యక్షులు అప్పినిపల్లి భాస్కరాచారి, లయన్స్‌క్లబ్ జీఎస్‌టి సభ్యులు మార్వారి మహేష్‌లు మాట్లాడుతూ సెప్టెంబర్ 1నుంచి 7వ తేది వరకు జాతీయ పౌష్టికాహార దినోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పౌష్టికాహారాన్ని తీసుకోవడం పట్ల ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. అనంతరం వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పౌష్టికాహారం లోపం వల్ల ఆరోగ్యసమస్యలు తలెత్తుతాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ లీనాకుమారి, సోషల్‌వర్కర్ గీతా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాలకు చెప్పే ముందు కేంద్రం ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి

వేంపల్లె, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :



రాష్ట్రాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని కేంద్రం చెబుతోందని, అలా చెప్పే ముందు కేంద్రం ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మోదీ పాలనలో భారత్ అప్పుల భారత్ అయిందన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించి సంపాదించిన ప్రభుత్వ, ప్రభుత్వ రంగ ఆస్తులను మోదీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం ఆర్థిక క్రమశిక్షణ కాదా అని ఆయన ప్రశ్నించారు. సబ్‌కా వికాస్ బదులు సబ్‌కా వినాశ్ అమలవుతోందన్నారు. ప్రధానమంత్రి మాటలకు, చేతలకు పొంతన లేదని తులసిరెడ్డి ధ్వజమెత్తారు.

# శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం శాశ్వత నిత్యాన్నధాన పథకానికి రూ.2,02,222 విరాళం



చక్రయాపేట, సెప్టెంబర్ 04ప్రభాతవార్త:

రాయలసీమ జిల్లాలలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండిక్షేత్రం శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి వేంపల్లె పట్టణానికి చెందిన సాయిరాం స్టూడియో అధినేత లోమడ తిరుమలరెడ్డి ధర్మపత్ని చంద్రకళ కలిసి రూ. 2,02,222 విరాళాన్ని సమర్పించారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందారెడ్డి, ఆలయ పాలకమండలి ఛైర్మెన్ పినుపోలు రాఘవేంద్రప్రసాద్‌లు తెలిపారు. వారికి ఆలయ ప్రధాన, ప్రధాన అర్చ కులు కేసరిస్వామి, రాజా అయ్యంగార్ స్వాముల నేతృత్వంలో దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శేష వస్త్రం, స్వామివారి చిత్రపటాన్ని అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా స్వామివారి చిరకాల భక్తుడు తిరుమల రెడ్డి మాట్లాడుతూ స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు నిత్యాన్నదానం ఏర్పా టు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందించాలి



పీలేరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్తః

ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు పార దర్శకంగా పార్టీలకు అతీతంగా అందజేయాలని సర్పంచి డాక్టర్ హబీబ్ బాషా అన్నారు. సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఐదు సచివాలయాల సిబ్బంది, వలంటీర్లకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలును పార్టీలకు తీతంగా అందజేయాలన్నారు. ఇంకా అర్హులైన వారిని గుర్తించి ప్రతి ఒక్కరికి పతకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో స్టాంపుల నరసింహారెడ్డి, మాజీ సర్పంచి హుమయూన్, వార్డు సభ్యులు శ్రీనాథరెడ్డి, జయపాల్‌రెడ్డి, పరమేశ్వర్, మాజీ ఎంపీపీ మహితానంద్, కాలనీ చిన్న, ఉదయ్, గడిబాషా, ఈఓ ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం

జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు



రాయచోటి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ గంగాధర్ రావు చెప్పారు స్పందన కార్యక్రమంలో సోమవారం పోలీసు కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక పోలీస్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలు, సమస్యలు, వారికి రావాల్సిన ఏపీ జి ఎల్ ఐ మరియు కారుణ్య నియామకం, ప్రమాద భీమా, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన , ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన మరియు ఇతర ప్రయోజనాలు గురించి ఎస్పీ గంగాధర్ రావు స్వయంగా అడిగి తెలుసుకొని, వాటిపై సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా కుటుంబాలకు అందాల్సిన ప్రయోజనాలపై సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. విధినిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, మనందరం ఒక పోలీసు కుటుంబమని, మీకు ఎల్లవేళలా పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఎస్పీ వారికి భరోసా కల్పించారు. ప్రభుత్వం తరుపున, పోలీసుశాఖ నుంచి వారికి రావాల్సిన ప్రయోజనాలు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని, కారుణ్య నియామకాలు పొందని కుటుంబ సభ్యుల యొక్క వివరాలు తెలుసుకొని, వారికి త్వరితగతిన కారుణ్య నియామకం పొందే విధంగా చూస్తామని, వారికి ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తనను నేరుగా కలవచ్చునని, తప్పకుండా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎస్పీ తెలియ చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ వి.బి.రాజ్ కమల్ , ఏ ఆర్ డి.ఎస్.పి %ా%. మహబూబ్ భాషా రాయచోటి టౌన్ డిఎస్పి ఏ ఏ ఓ కృష్ణుడు , సూపరిండెంట్ పి.వి.ప్రసాద్, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడాలి

వేంపల్లె, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :



రైతులు పొలాలకు సంబంధించి భూసార పరీక్షలు చేయించి వాటికి అనుగుణంగా ఎరువులు వాడాలని ఊటుకూరు వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ శ్రీనివాసాచారి పేర్కొన్నారు. వీరపునా యునిపల్లె మండల కేంద్రంలో జిల్లా నీటియాజమాన్య సంస్థ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం సోమవారం ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ శ్రీవల్లి మాట్లాడుతూ విత్తనోత్పత్తి ప్రాముఖ్యత, వేరుశెనగ విత్తన ఉత్పత్తి గురించి వివరించారు. ఊటుకూరు కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ కె.సాయి మహేశ్వరి మాట్లాడుతూ సేంద్రీయ ఎరువుల ప్రాముఖ్యత, తయారీ, తదితర వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్ట ర్ ప్రశాంతి, ప్రాజెక్టు అధికారిణి కల్యాణి, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అభివృద్ధి పనులపై సమీక్ష

దువ్వూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం మండల స్థాయి స్థాయి అధికారులు స్పందన, అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్, తహసీల్దార్ రమాకుమారీ, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పందన దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఎక్కువగా ఆన్‌లైన్, తమ భూములు కొలతలు వేయాలని రైతులు వినతిపత్రాలు అందించారు. అనంతరం పక్కా గృహాలపై సమీక్ష నిర్వహించారు. సచివాలయాల వారీగా లక్ష్యాలను సాధించాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. గ్రామ సచివాలయాలు, రైతు బరోసా కేంద్రాలు ఈనెల చివరిలోగా పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఏఈలు సుబ్రమణ్యం, శివప్రసాద్, హౌసింగ్ ఏఈ శాంతి, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.